ninadam.in

# నినాదం

తెలుగు దినపత్రిక

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, ఫిబ్రవరి 17, 2026 | సంపుటి - 22 | సంచిక 142 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam




## రాజస్థాన్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

**ఏడుగురు వ్యక్తుల సజీవ దహనం**

జయపుర, (నినాదం):

రాజస్థాన్‌లో భివాడీలోని ఓ రసాయన ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఏడుగురు సజీవ దహనమయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం తెల్లవారుజామున భివాడీలోని ఓ రసాయన ఫ్యాక్టరీలో ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. అనంతరం భారీ పేలుళ్లు సంభవించడంతో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు.

## రష్యా నిర్ణయంపైనే బంగారం ధరలు

- డాలర్‌తో వాణిజ్యం కొనసాగితే తగ్గనున్న పసిడి
- అంతర్జాతీయ నిపుణుల వెల్లడి

6 వ పేజీలో

న్యూఢిల్లీ, నినాదం:




అంతర్జాతీయ పరిస్థితులు బంగారాన్ని కంట్రోల్ చేస్తున్నాయి. రష్యా రూబుల్‌తో వ్యాపారం కారణంగా పరిస్థితి దిగజారిందని అంటున్నరు. తిరిగి రష్యా డాలర్‌తో వ్యఆరాన్ని పునరుద్ధరిస్తేనే బంగారం రేట్లు దిగి వస్తాయని అంటున్నారు. బంగారం అంటే ఇష్టపడేవారికి పండగలాంటి అంచనాను నిపుణులు వెలువరించారు.

# మున్సిపల్ ఛైర్మన్ల ఎంపికలో గందరగోళం

## మెజార్టీ , వైస్ ఛైర్మన్లు హస్తగతం

## హంగ్ మున్సిపాలిటీల్లో చక్రం తిప్పిన హస్తం



*తెలంగాణలో మున్సిపల్ ఛైర్మన్లు, వైఎస్ ఛైర్మన్ల ఎన్నికలో తీవ్ర గందరగోళం నడిచింది. పలుచోట్ల ఫిరాయింపులు చోటుచేసుకున్నాయి. అత్యధిక సీట్లు సాధించినా కొన్నిచోట్ల ఎక్స్ ఆఫీషియో సభ్యుల మద్దతుతో కాంగ్రెస్ పలు మున్సిపాలిటీలను సొంతం చేసుకుంది. జనగామ, తొర్రూరు తదితర ప్రాంతాల్లో గందరగోళం వల్ల ఎన్నికను వాయిదా వేశారు.*

- ఎంఐఎం మద్దతుతో నిజామాబాద్‌లో పాగా
- ఎక్స్ అఫీషియో సభ్యుల బలంతో కాంగ్రెస్ పైచేయి
- ఏడు కార్పోరేషన్లలో ఐదింటిని దక్కించుకున్న హస్తం
- కొత్తగూడెంలో సిపిఐకి మద్దతు ప్రకటన
- కరీంనగర్ పీఠంపై జెండా పాతిన బిజెపి
- కోరం లేక 11 మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదా



హైదరాబాద్,ఫిబ్రవరి16(నినాదం):

ఇకపోతే అధికార కాంగ్రెస్ పార్టీ అన్నిచోట్లా ఆధిక్యం ప్రదర్శించింది. హంగ్ ఏర్పడిన చోట్ల పైచేయి సాధించింది. సిఎం రేవంత్ ఆదేశాలతో కాంగ్రెస్ వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. నిజామబాద్ కార్పోరేషన్ను కైవసం చేసుకుంది. మొత్తం ఏడు మున్సిపల్ కార్పొరేషన్లకు సోమవారం మేయర్, డిప్యూటీ మేయర్ల ఎన్నిక జరిగింది. మెజార్టీ ఛైర్మన్లు, వైస్ ఛర్మన్లు హస్తగతం అయ్యాయి. ఎంఐఎం మద్దతుతో నిజామాబాద్‌లో పాగా వేసింది. హంగ్ మున్సిపాలిటీల్లో చక్రం తిప్పిన హస్తం ఫలితాన్ని సాధించింది. ఏడు కార్పోరేషన్లలో ఐదింటిని దక్కించుకున్న కాంగ్రెస్, కొత్తగూడెంలో సిపిఐకి మద్దతు ప్రకటించింది. కరీంనగర్ పీఠంపై జెండా పాతిన బిజెపి నిజామాబాద్‌లో ఖంగు తింది. కరీంనగర్, నిజామాబాద్,రామగుండం, మహబూబ్‌నగర్, నల్లగొండ, మంచిర్యాల, కొత్తగూడెం కార్పొరేషన్లకు మేయర్, డిప్యూటీ మేయర్లను ఎన్నుకున్నారు. ఆయా కార్పొరేషన్లలో ఎన్నికైన వారి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకుంది.

తరువాయి 2లో..




నేటినుంచి హైటెక్స్ వేదికగా

## బయో ఏషియా సదస్సు

- రెండ్రోజుల పాటు జరుగనున్న అంతర్జాతీయ సదస్సు
- సదస్సును ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి

*తెలంగాణ ప్రభుత్వం ప్రపంచ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 23వ బయో ఏషియా 2026 అంతర్జాతీయ సదస్సు ఫిబ్రవరి 17 మంగళవారం నుండి భాగ్యనగరంలో అట్టహాసంగా ప్రారంభం కానుంది. హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా రెండు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సును రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.*

2

హైదరాబాద్,ఫిబ్రవరి16(నినాదం):

ఈ ఏడాది సదస్సును 'టెక్‌బయో అన్‌లీష్డ్ ఏఐ, ఆటోమేషన్, జీవశాస్త్ర రంగంలో వస్తున్న విప్లవాత్మక పరిణామాలు' అనే ప్రధాన ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్ వంటివి లైఫ్ సైన్సెస్ , హెల్త్‌కేర్ రంగాలను ఎలా ప్రభావితం చేస్తున్నాయనే అంశాలపై ఈ సదస్సులో లోతైన చర్చలు జరగనున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా అంతర్జాతీయ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి, అనంతరం సదస్సును ఉద్దేశించి ప్రసంగించనున్నారు.



## విశాఖ బీచ్‌లో విషాదం

## అలల ధాటికి కొట్టుకుపోయి విద్యార్థి మృతి

విశాఖపట్టణం, నినాదం:

విశాఖ సాగర తీరంలో ఆదివారం విషాదం నెలకొంది. బీచ్‌లో సరదాగా స్నానానికి దిగిన యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొమ్మదిలోని గాయత్రి విద్యా పరిషత్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న ఆరుగురు విద్యార్థులు ఆదివారం రుషికొండ బీచ్‌కు వెళ్లారు. రేడిసన్ బ్లూ రిసార్ట్ వెనుక ఉన్న సముద్రతీరంలో ఐదుగురు స్నానానికి దిగారు.

2



## సన్నవడ్ల బకాయిలు రూ.514.36 కోట్లు విడుదల

**రైతులకు ప్రభుత్వం తీపి కబురు**

హైదరాబాద్, (నినాదం):

ధాన్యం రైతులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఖరీఫ్‌లో సన్న వడ్లు కొనుగోలుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బోనస్ బకాయిలను క్లియర్ చేస్తూ రూ.514.36 కోట్ల నిధులను విడుదల చేసింది. క్వింటల్‌కు రూ.500 చొప్పున బోనస్ రూపంలో రైతుల ఖాతాల్లో నేరుగా జమ కానున్నాయి. దీని ద్వారా సుమారు 2.17 లక్షల మంది రైతులు నేరుగా లబ్ధి పొందనున్నారు.



2

## మున్సిపల్ ఎన్నికల్లో ఓట్ల శాతం పెరిగింది

**ఫలితాలపై బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు విశ్లేషణ**

హైదరాబాద్, నినాదం:

తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ప్రజల నుండి మంచి ఆదరణ లభించిందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు తెలిపారు. ఈ ఎన్నికల్లో పార్టీ ఓట్ల శాతం గణనీయంగా పెరిగిందని తెలిపారు. గతంతో పోలిస్తే ఎక్కువ స్థానాల్లో బీజేపీ విజయం సాధించడం పార్టీ బలోపేతానికి సంకేతమని పేర్కొన్నారు.

## కరీంనగర్‌పై బిజెపి జెండా

- మేయర్‌గా కొలగాని శ్రీనివాస్ ఎన్నిక
- డిప్యూటీ మేయర్‌గా సునీల్ రావు ఎంపిక
- బిజెపికి లాభించిన బిఆర్ఎస్ తటస్థ వైఖరి
- కాంగ్రెస్ తీరు దుర్మార్గం
- మండిపడ్డ కేంద్రమంత్రి బండి



కరీంనగర్, ఫిబ్రవరి16(నినాదం):

తీవ్ర ఉత్కంఠ రేపిన కరీంనగర్ కార్పొరేషన్‌ను భాజపా దక్కించుకుంది. మేయర్ పీఠం దక్కించుకునేందుకు కాంగ్రెస్ వేసిన పాచిక పారలేదు. దీంతో కరీంనగర్ పట్టణ మేయర్‌గా ఆ పార్టీకి చెందిన కొలగాని శ్రీనివాస్ ఎన్నికయ్యారు. 34 మంది కార్పొరేటర్ల మద్దతుతో మేయర్ పీఠాన్ని కమల దళం కైవసం చేసుకుంది. డిప్యూటీ మేయర్‌గా అదే పార్టీకి చెందిన సునీల్‌రావు ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల అధికారి ప్రకటించారు. మేయర్ పీఠాన్ని దక్కించుకోవడంలో కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యూహాత్మకంగా వ్యవహరించారు.

తరువాయి 2లో..




## భారత్ ఫ్యూచర్ సిటీలో హెల్త్ సిటీ

- అంతర్జాతీయ ప్రమాణాలతో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా అభివృద్ధి
- కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ తో మారుమూల ప్రాంతాలకు వైద్యం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

హైదరాబాద్,ఫిబ్రవరి16(నినాదం):

అంతర్జాతీయ ప్రమాణాలతో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిచేలా భారత్ ఫ్యూచర్ లో సిటీలో ప్రత్యేకంగా 'హెల్త్ సిటీ'ని అభివృద్ధి చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, బ్లాక్ చెయిన్ లాంటి కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ సాయంతో మారుమూల ప్రాంతాలకూ వైద్య సౌకర్యాలను చేర్చాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని వివరించారు.

తరువాయి 2లో..

## ప్రజల విశ్వాసమే మా విజయం

- మున్సిపల్ తీర్పుతో విపక్షాలకు చెంపపెట్టు
- 90కి పైగా మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ ఆధిపత్యం, చారిత్రాత్మక ఘట్టం
- సీఎం రేవంత్ సారథ్యంలో అభివృద్ధి, సంక్షేమం సమతుల్యం
- 2047 విజన్‌తో 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తెలంగాణ లక్ష్యం
- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



2

ఖమ్మం ప్రతినిధి , ఫిబ్రవరి16(నినాదం):

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పారదర్శక పాలన, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల పట్ల ప్రజలు ఉంచిన విశ్వాసమే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీకి లభించిన ఘనవిజయానికి కారణమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సోమవారం మధిరలో నిర్వహించిన మీడియా సమావేశంలో బట్టి మాట్లాడుతూ.."కాంగ్రెస్ కేవలం గ్రామీణ పార్టీయేనని బురద చల్లిన వారికి ఈ ఎన్నికల ఫలితాలు చెంపపెట్టు లాంటివి. అసెంబ్లీ, పార్లమెంటు, పంచాయతీ ఎన్నికల తరహాలోనే మున్సిపల్ ఎన్నికల్లోనూ ఓటర్లు భారీ మెజారిటీని కట్టబెట్టారు.

తరువాయి 2లో..

## శబరిమల తదితర ప్రాంతాల్లో మహిళలకు ప్రవేశం

**విచారణకు 9మంది న్యాయమూర్తులతో ధర్మాసనం**

**ఏప్రిల్ 7 నుంచి ఏప్రిల్ 22 వరకు సుప్రీం విచారణ**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి16(నినాదం):

కేరళలోని శబరిమల అయ్యప్ప ఆలయంలోకి అన్ని వయసుల మహిళలకు ప్రవేశం కల్పిస్తూ 2018లో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తీర్పును సమీక్షించాలని కోరుతూ దాఖలైన 67 పిటిషన్లపై త్వరలో విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది. పలు మతపరమైన ప్రదేశాలలో మహిళల ప్రవేశంపై నిషేధానికి సంబంధించి మార్చి 14లోపు లిఖితపూర్వక నివేదికలు సమర్పించాలని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు, ఆలయ నిర్వాహకులకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

2లో..



## నేడు ప్రధాని మోడీతో ఫ్రాన్స్ అధ్యక్షుడి భేటీ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి16(నినాదం):

ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ మంగళవారం ప్రధాని మోడీతో భేటీ కానున్నారు. మాక్రాన్ భారత్ పర్యటన సందర్భంగా ఇరు నేతలు ద్వైపాక్షిక సంబంధాలపైనా, ప్రాంతీయ ప్రపంచ

తరువాయి 2లో..

## జెఇఇ మెయిన్స్ ఫలితాల విడుదల

**వందశాతంతో సత్తా చాటిన ముగ్గు రు తెలుగు విద్యార్థులు**

న్యూఢిల్లీ, నినాదం:

దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఉత్కంఠతో ఎదురుచూస్తోన్న జేఈఈ (మెయిన్) పేపర్`1 ఫలితాలు వచ్చేశాయి. సోమవారం ఉదయం ఫైనల్ కీ విడుదల చేసిన ఎన్‌టీఏ అధికారులు.. తాజాగా ఫలితాలను విడుదల చేశారు. ఈ ఫలితాల్లో తెలుగు విద్యార్థులు సత్తా చాటారు. ఏపీ నుంచి ఇద్దరు, తెలంగాణ నుంచి ఒక విద్యార్థి 100 పర్సంటైల్ స్కోరుతో అదరగొట్టారు.జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో సత్తా చాటిన విద్యార్థులకు జోసా కౌన్సిలింగ్ ద్వారా ప్రతిష్ఠాత్మక ఐఐటీల్లో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తుంటారు.



## పౌరసేవల తీరు ప్రశంసనీయం

- డేటా సంరక్షణ తదితర అంశాలపై ఆరా
- ఆర్టీజిఎస్‌ను బాబుతో కలసి సందర్శించిన గేట్
- టెక్నాలజీ ఆధారిత సేవలపై బాబు వివరణ
- ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు బాగున్నాయని ప్రశంసలు

అమరావతి,ఫిబ్రవరి16(నినాదం):

డేటా లేక్, వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని సులభతరం చేయడం బాగుందని ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ బిల్‌గేట్స్ అభినందించారు. ఆంధ్రప్రదేశ్ అనుసరిస్తున్న విధానాలను పరిశీలించిన గేట్స్ చంద్రబాబును ప్రశంసించారు.

తరువాయి 2లో..

కాకర ఆకులను
# చిన్న చూపు చూడొద్దు..
### వీటితో ఆ సమస్యలకి రెడ్ ఫ్లాగ్





**కంటి చూపు :**
కాకర ఆకుల్లో ఉండే విటమిన్ ఎ కంటి పనితీరును మెరుగు పరుస్తుంది. అలాగే, రేచీకటి వంటి సమస్యలతో బాధ పడేవారికి ఇది బెస్ట్ మెడిసిన్ అని చెప్పాలి.

**మధుమేహం:**




కాకర ఆకుల్లో ఉండే కొన్ని పదార్థాలు ఇన్సులిన్ లాగా పనిచేసి బ్లడ్ లో గ్లూకోజ్లెవెల్స్ ను అదుపు చేస్తాయి. కాబట్టి, రోజుకు కొన్ని కాకర ఆకుల జ్యూస్ ను తాగడం మంచిది.

**రోగనిరోధక శక్తి :**
కాకర ఆకుల్లో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. శరీరంలో ఉండే హానికర బ్యాక్టీరియా మీద పోరాడేందుకు ఇది



సహాయం చేస్తుంది.

**కాలేయం:**
కాకర ఆకులు లివర్ ను క్లీన్



చేస్తాయి. కామెర్లు, ఫ్యాటీ లివర్ వంటి సమస్యల నుంచి కూడా ఇవి ఉపశమనం పొందేలా చేస్తాయి.

**పీరియడ్స్ :**



ఆడవాళ్లు పీరియడ్స్ టైంలో తట్టుకోలేని నొప్పితో బాధ పడుతుంటారు. అలాంటి వారు కాకర ఆకులను జ్యూస్ గా కానీ రెండు ఆకులును నమిలిన కూడా ఈ నొప్పి నుండి ఉపశమనం పొందుతారు.

# రాత్రివేళ ఒక్కగ్లాస్ పాలు తాగితే...!

**పాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.. ఎందుకంటే అవి శరీరానికి అవసరమైన పోషకాల సమాహారం. పాలలో కాల్షియం ఫాస్ఫేట్, పొటాషియం ఫాస్ఫేట్, సోడియం క్లోరైడ్, పొటాషియం క్లోరైడ్, ఐరన్ ఫాస్ఫేట్, మాంగనీస్ ఫాస్ఫేట్ వంటి  అనేక ఖనిజాలు ఉంటాయి.**



వీటితో పాటు విటమిన్లు A, B, C, D, E, శరీరానికి అత్యవసరమైన ఎమినో ఆమ్లాలు కూడా పుష్కలంగా లభిస్తాయి. పాల ద్వారా లభించే ఐరన్ రోజంతా చురుగ్గా ఉండటానికి సహాయపడుతుంది. పాలలో ఉండే ఈ పోషకాలు ఎముకల బలానికి, మొత్తం శరీర ఆరోగ్యానికి దోహదపడతాయి.

ఆయుర్వేదం ప్రకారం.. పాలు నిద్రను ప్రేరేపించే లక్షణాలను కలిగి ఉంటాయి. పాలు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది.. కాబట్టి, వాటిని ఉదయం పూట తాగడం వల్ల పగటిపూట బరువుగా అనిపించవచ్చు. చాలామందికి కడుపునొప్పి లేదా అజీర్ణం కూడా రావడానికి ఇది ఒక కారణం. పాలు తాగడం అనేది పూర్తిగా మీ ఆరోగ్యం – జీర్ణవ్యవస్థపై ఆధారపడి ఉంటుంది. అయినప్పటికీ, ఆయుర్వేదం ఆవు పాలను రాత్రిపూట మాత్రమే తాగాలని స్పష్టంగా సూచిస్తుంది.

రాత్రి పడుకునే ముందు ఒక గ్లాసు పాలు తాగడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. రాత్రిపూట పాలు తాగడం వల్ల కడుపు నిండి ఉంటుంది.. ఆకలి అనిపించదు. ఇది హాయిగా నిద్రపోవడానికి సహాయపడుతుంది. ఆయుర్వేదం ప్రకారం, రాత్రిపూట వేడి పాలు తాగడం ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది కండరాలను శాంతపరుస్తుంది.. మంచి నిద్రను ప్రోత్సహిస్తుంది. ఇంకా శక్తి కూడా పెరుగుతుంది. రోగ నిరోధక శక్తి మెరుగుపడుతుంది.

రాత్రి సమయంలో అన్నం, చపాతీలు తిన్న తర్వాత, వేడి చేసిన పాలలో కొంచె పంచదార లేదా బెల్లం కలిపి తాగడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

రాత్రి పడుకోబోయే ముందు పాలు తాగడం వల్ల మలబద్ధకం.. గ్యాస్ట్రిక్ సమస్యలు కూడా తగ్గుతాయి. వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే బలమైన రోగనిరోధక శక్తి అవసరం. ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు ఒక గ్లాసు పాలు తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. తద్వారా ఎలాంటి వ్యాధులు రాకుండా నిరోధించవచ్చు.

అయితే, డయాబెటిస్ రోగులు.. ఇన్సులిన్ సమస్యలు ఉన్నవారు రాత్రిపూట పాలు తాగితే వారి ఇన్సులిన్ స్థాయిలు పెరిగే అవకాశం ఉన్నందున.. వైద్యుడిని సంప్రదించిన తర్వాతే పాలు తీసుకోవాలి. పాలు సంపూర్ణ ఆహారం కాబట్టి, దానిని సరైన సమయంలో, సరైన పద్ధతిలో తీసుకోవడం వల్ల పూర్తి ప్రయోజనాలను పొందవచ్చుంటున్నారు ఆరోగ్య నిపుణులు..



# ఫారం-16, 26AS ఇక కనుమరుగు..
# ఏప్రిల్ 1 నుంచి కొత్త పేర్లు!

**ఫారం-16, 26 ఏఎస్ వంటి పేర్లు వేతన జీవులకు సుపరిచితమే. ఏటా ఐటీ రిటర్నులు దాఖలు చేసేటప్పుడు ఈ ఫారాల పేర్లు ఎక్కువగా వినిపిస్తుంటాయి. ఇకపై ఈ పేర్లు కనుమరుగు కానున్నాయి. వీటి స్థానంలో కొత్త పేర్లు వాడకంలోకి రానున్నాయి. కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి ఈ మార్పులు అమల్లోకి రానున్నాయి. అదే రోజు నుంచి కొత్త ఆదాయపు పన్ను చట్టం, 2025 అమల్లోకి రానున్న నేపథ్యంలో ముసాయిదా నిబంధనల్లో ఈ మార్పులు ప్రతిపాదించారు.**








ఐటీ రిటర్నులు దాఖలు చేసేందుకు ఉద్యోగులకు ఫారం-16ను ఉద్యోగి పనిచేస్తున్న సంస్థ జారీ చేస్తుంటుంది. వేతనంపై టీడీఎస్ రూపంలో ఎంత మినహాయించిందీ వంటి వివరాలు ఇందులో ఉంటాయి. కొత్త ఏడాదిలో దీన్ని ఫారం 130గా వ్యవహరించనున్నారు. వార్షిక ఆదాయ వివరాలు తెలియజేసే ఫారం 26 ఏఎస్ను ఇకపై ఫారం-168గా వ్యవహరించనున్నారు. వీటితో పాటు ఫారం 16ఏ- ఫారం 131; ఫారం 24క్యూ - ఫారం 138; ఫారం 26క్యూ - ఫారం 140; ఫారం 26క్యూ - ఫారం 144గా మారనున్నాయి.

**పాన్ నిబంధనలు మారనున్నాయ్**

కొత్త ఆదాయపు పన్ను అమల్లోకి వచ్చేంత వరకు ప్రస్తుతం వాడుకలో ఉన్న ఫారం-16, 26ఏఎస్ వంటివి చెల్లుబాటు అవుతాయి. 2026 ఏప్రిల్ 1 నుంచి కొత్త ఫారాలు అమల్లోకి రానున్నాయి. ప్రస్తుతం ముసాయిదా నిబంధనలపై ప్రభుత్వం సలహాలు, సూచనలు స్వీకరిస్తోంది. ఈ ముసాయిదా నిబంధనలపై త్వరలో తుది నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. ఏళ్లుగా వాడుకలో ఉన్న ఫారాల పేర్లు మార్పు వల్ల ఆదిలో ఇబ్బందులు ఎదురైనా క్రమంగా పన్నుచెల్లింపుదారులకు అలవాటైపో తాయని నిపుణులు పేర్కొంటున్నారు.

### ప్రపంచవ్యాప్తంగా
## 'ఎక్స్' సేవల్లో అంతరాయం

ఎలాన్ మస్క్కు చెందిన సామాజిక మాధ్యమం 'ఎక్స్' సేవల్లో అంతరాయంఏర్పడింది. యాప్, వెబ్సైట్ రెండింట్లోనూ సాంకేతిక సమస్య తలెత్తినట్లు తెలుస్తోంది. యాప్ ఓపెన్ చేసినప్పుడు పాత ఫీడ్ దర్శనమిస్తుండగా.. వెబ్సైట్ తెరిచినప్పుడు 'వెల్కమ్ టు ఎక్స్' అనే సందేశం మినహా ఫీడ్ కనిపించడం లేదు. భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొన్నట్లు తెలుస్తోంది. డౌన్డిటెక్టర్ వెబ్సైట్ ప్రకారం.. సాయంత్రం 6.40 గంటల నుంచి యూజర్ల నుంచి ఫిర్యాదులు మొదలైనట్లు తెలుస్తోంది. దీనిపై ఎక్స్ అధికారికంగా స్పందించలేదు.



### బ్యాంకింగ్ స్టాక్స్లో కొనుగోళ్లు..
## రాణించిన సూచీలు



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాలతో ముగిశాయి. బ్యాంకింగ్ స్టాక్స్లో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. దీంతో రెండ్రోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. ఉదయం 82,480.40 పాయింట్ల వద్ద నష్టాల్లో  ప్రారంభమైన సూచీ.. క్రమంగా కోలుకుని లాభాలబాట పట్టింది. చివరికి సెన్సెక్స్ 650 పాయింట్ల లాభంతో 83,277.15 వద్ద ముగియగా.. నిఫ్టీ 211.65 పాయింట్ల లాభంతో 25,682.75 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.66గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో పవర్గ్రిడ్ కార్పొరేషన్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఎన్టీపీసీ, ఐటీసీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టెక్ మహీంద్రా, మారుతీ సుజుకీ, బజాజ్ ఫైనాన్స్, ట్రెంట్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 67.44 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 5033 డాలర్లు వద్ద ట్రేడవుతోంది.

## ఐదేళ్లలో ఆ ఉద్యోగాలు కనుమరుగవుతాయి: వినోద్ ఖోస్లా

సాంకేతిక రంగంలో సంచలనాలు సృష్టిస్తోన్న కృత్రిమమేధ  . అన్ని రంగాల్లోకి శరవేగంగా విస్తరిస్తోంది. దీనివల్ల ఉద్యోగాలు పోతాయనే ఆందోళన ఎంతోకాలంగా వినిపిస్తోంది. ఇప్పుడు ఇదే మాటను మరో బిలియనీర్ వినోద్ ఖోస్లా ప్రస్తావించారు. ఏఐ టూల్స్ వల్ల రానున్న ఐదేళ్లలో ఐటీ సేవలు, బీపీఓలు దాదాపు కనుమరుగుకాను న్నాయని అంచనా వేశారు. రానున్న 15 ఏళ్లలో నైపుణ్య ఆధారిత వృత్తులు తుడిచిపెట్టుకుపోతాయని హెచ్చరించారు. అయితే విద్య, వైద్య సంరక్షణను మాత్రం అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. భారత్లో 'ఏఐ ఇంపాక్ట్ సమిట్' ప్రారంభం కానున్న నేపథ్యంలో ఓ జాతీయ సంస్థతో మాట్లాడారు.

"ఈ ఏఐ ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై భారీ ప్రభావాన్ని చూపించనుంది. ఆ ప్రభావం ఎక్కువగా ఉద్యోగాల పైనే. కార్మికుల స్థానంలో భర్తీ చేసే రోబోలకు చెల్లించే వ్యయం చాలా తక్కువగా ఉండనుంది. దాంతో ద్రవ్యోల్బణం తగ్గుతుందని నా అంచనా. అలాగే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. రానున్న 15 నుంచి 20 ఏళ్లలో చాలావరకు సేవలు ఉచితం కూడా కావొచ్చు. విద్య, వైద్యం అందరికీ అందుబాటులోకి వస్తుంది. భవిష్యత్లో ప్రభుత్వాలు ఉద్యోగ కల్పనపై దృష్టిపెట్టడం, ఉద్యోగం కోసం




చదవడం అనేవి సరైన ఆలోచన కాకపోవచ్చని నా అభిప్రాయం. ఎందుకంటే పలు వృత్తులను ఏఐనే మెరుగ్గా చేయగలదు. కాబట్టి.. ఏఐ, మనుషులు కలిసి పనిచేసే కాలం వస్తుందని భావిస్తున్నాను. ఇక భారత్ ఐటీ సేవల విషయంలో కాకుండా ఏఐ ఆధారిత ఉత్పత్తులను ఎగుమతి చేసే దేశంగా భారత్ అవతరిస్తుంది" అని ఖోస్లా  పేర్కొన్నారు.

**కృత్రిమ మేధలో అగ్రస్థానం భారత్ లక్ష్యం.. దిల్లీలో 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'!**
16-20 తేదీల్లో, దిల్లీలోని భారత్ మండపంలో ఏఐ ఇంపాక్ట్ సమిట్ జరగనుంది  . వివిధ దేశాలు తమ ఏఐ అజెండాను నిర్వచించుకోను న్నాయి. మన ప్రతిభను ప్రదర్శించడం, డిజిటల్ పబ్లిక్ మౌలిక సదుపాయాలను విస్తరించడం, విస్తృతం అవుతున్న అంకుర సంస్థల పర్యావరణ వ్యవస్థను ప్రపంచానికి పరిచయం చేయడం ఈ సదస్సు ఉద్దేశం. ఈ నేపథ్యంలోనే వెంచర్ క్యాపిటలిస్ట్ ఖోస్లా తన అభిప్రాయాలు వ్యక్తంచేశారు.

### ఉసిరి జ్యూస్ .. పసుపు నీరు.
# మెరిసే చర్మానికి ఏది మంచిది..?



**మన అందాన్ని కాపాడుకోవడం కోసం మనం అనేక మార్గాలను అనుసరిస్తుంటాం. ఆధునిక జీవనశైలిలో కూడా పాతకాలపు గృహ నివారణలకు ప్రత్యేక స్థానం ఉంది. ముఖ్యంగా వంటగదిలో లభించే సహజ పదార్థాలు ఆరోగ్యం, అందానికి ఎంతో మేలు చేస్తాయి. అలాంటి రెండు అద్భుతమైన పదార్థాలు ఉసిరికాయ (గూస్బెర్రీ), పసుపు   ఇవి రెండూ ఆయుర్వేదంలో ఎంతో ప్రాముఖ్యత పొందినవి. చర్మ కాంతిని పెంచడంలో, శరీరాన్ని లోపల నుంచి శుభ్రపరచడంలో ఇవి విశేష పాత్ర పోషిస్తాయి. అయితే, వీటిని ఎలా?, ఎప్పుడు తీసుకోవాలి అన్నదానిపై చాలామందికి సందేహాలు ఉంటాయి.**



**ఉసిరికాయ రసం ప్రయోజనాలు**
ఉసిరికాయ విటమిన్ జ సమృద్ధిగా కలిగిన అద్భుతమైన ఫలం. ఇది శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి చర్మ స్థితిస్థాపకతను కాపాడుతుంది.


**ఉసిరికాయ రసం తీసుకోవడం వల్ల..**
అకాల వృద్ధాప్యాన్ని తగ్గిస్తుంది.
ముడతలు, సన్నని గీతలను తగ్గిస్తుంది.
సూర్యరశ్మి వల్ల కలిగే నష్టాన్ని తగ్గిస్తుంది.
చర్మానికి సహజ కాంతిని అందిస్తుంది.
నిస్తేజంగా కనిపించే చర్మాన్ని ఉజ్వలంగా మారుస్తుంది.చిన్న వయసులోనే వృద్ధాప్య లక్షణాలు కనిపిస్తున్నవారికి ఉసిరికాయ ఎంతో మేలు చేస్తుంది. ఇది శరీర రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది.

**పసుపు నీటి ప్రయోజనాలు**
**పసుపులో ఉండే కర్కుమిన్ శక్తివంతమైన యాంటీ-ఇన్ఫ్లమేటరీ, యాంటీబ్యాక్టీరియల్ గుణాలను కలిగి ఉంటుంది.**

**పసుపు నీరు తాగడం వల్ల..**
చర్మ ఇన్ఫెక్షన్లను తగ్గిస్తుంది.
మొటిమలను నియంత్రిస్తుంది.
నల్లటి మచ్చలను తగ్గిస్తుంది.
రక్తాన్ని శుద్ధి చేస్తుంది.
చర్మ రంగును సమంగా మార్చడంలో సహాయపడుతుంది.జిడ్డుగల చర్మం, దీర్ఘకాలిక మొటిమలు, మచ్చల సమస్యలతో బాధపడేవారికి పసుపు ఎంతో ఉపయుక్తం.

**ఉదయం పూట ఏది మంచిది?**
నిద్ర లేవగానే ముందుగా ఒక గ్లాసు సాధారణ నీరు తాగడం మంచిది. ఇది శరీరాన్ని హైడ్రేట్ చేస్తుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. జీవక్రియను వేగవంతం చేస్తుంది. అదనంగా, ఉదయం గోరువెచ్చని సహజ పానీయాలు తీసుకోవడం మరింత ప్రయోజనకరం. ఉసిరికాయ రసం, పసుపు నీరు రెండూ ఉదయాన్నే తీసుకుంటే శరీరానికి పూర్తి ప్రయోజనం అందుతుంది.

**సేవించేందుకు ఉత్తమ విధానం**
ఒక గ్లాసు తాజా ఉసిరికాయ రసంలో.. చిటికెడు పసుపు పొడి, కొద్దిగా అల్లం రసం కలిపి గోరువెచ్చగా తాగాలి. ఈ మిశ్రమం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరాన్ని లోపల నుంచి శుభ్రపరుస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. చర్మానికి రెట్టింపు కాంతిని అందిస్తుంది. సహజ పదార్థాలతో ఆరోగ్యాన్ని, అందాన్ని కాపాడుకోవడం అత్యుత్తమ మార్గం. క్రమం తప్పకుండా వీటిని తీసుకుంటే లోపల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, బయట కనిపించే అందం కూడా సహజంగా మెరుగవుతుంది.



## జీడీ మామిడి తింటే బెనిఫిట్స్ ఇవే..
### ఈ సీక్రెట్స్ ఎవ్వరికీ తెలిసి ఉండవు

గుండె ఆరోగ్యం: జీడిమామిడిలో ఉండే పోషకాలు చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి. అలాగే ఇది గుండె జబ్బులు నుంచి కాపాడుతుంది. బ్లడ్ లో షుగర్ లెవెల్స్ కూడా పెరగకుండా ఉంటాయి.

ఇమ్యూనిటీ పవర్ : జీడిమామిడిలో ఉండే పోషకాలు యాంటీఆక్సిడెంట్లు ఇమ్యూనిటీ పవర్ ను పెంచుతాయి. కాబట్టి, మామిడి కాయలతో పాటు వీటిని కూడా తినండి.



జుట్టు బలంగా ఉంటుంది: జీడి పొడిని మీ జుట్టుకు రాస్తే చేస్తే.. కండిషనర్ అవసరం లేకుండా జుట్టును బలంగా ఉంచుతుంది. కాబట్టి, ఈ సారి ఇది ఎక్కడైనా కనిపిస్తే ఇలా చేయండి.

జీర్ణక్రియ : జీడిమామిడిలో ఉండే పోషకాలు జీర్ణక్రియ పని తీరును మెరుగుపరుస్తాయి. కాబట్టి, వీటిని తినడం అలవాటు చేసుకోండి.

చర్మ సమస్యలు: ఇంకా చర్మ సమస్యలతో బాధ పడే వారికీ ఇది సూపర్ మెడిసిన్ అని చెప్పాలి.

## బండి సంజయ్ రాజకీయం ముందు..

# ఎదుటి వాళ్ల కుట్రలు పటాపంచలు

**సీఎం.. మీరు మొదలుపెట్టిన ఆటను నేను ముగింపునిస్తా: కేంద్ర మంత్రి బండి సంజయ్**

- **బీఆర్ఎస్, ఎంఐఎంతో కలిసి చేసిన కుట్రలన్నీ తెలుసు.. రేవంత్ సహా కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎంపై నిప్పులు చెరిగిన బండి**
- **నూతనంగా ఎన్నికైన కరీంనగర్ మేయర్, కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావుకు అభినందనలు**

**కరీంనగర్, ఫిబ్రవరి 16(నినాదం)**

సీఎం రేవంత్ రెడ్డి మెజారిటీ సీట్లను సాధించిన బీజేపీకి మేయర్, డిప్యూటీ మేయర్ పదవి దక్కకుండా మంత్రులు, బీఆర్ఎస్, ఎంఐఎంతో కలిసి మీరు చేయని కుట్రలు లేవు. అయినా బండి సంజయ్ రాజకీయం ముందు, బీజేపీ సైనికుల పోరాట పటిమ ముందు మీ కుట్రలన్నీ పటాపంచు లైనయ్. క్రికెట్ లో ఇండియాపై పాకిస్తాన్ ఘన విజయం సాధించినట్లుగానే, కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల కబడ్డీ ఆటలో మీ అందరినీ ఓడించి బీజేపీ కప్ గెలుకుంది. ఈ వేదికగా ఇప్పుడు చెబుతున్నా. మీరు అనవసరంగా, అప్రజాస్వామికంగా నన్ను కెలికి ఆట మొదలుపెట్టారు. ఇక మీ ఆటకు నేను ముగింపు ఇస్తా అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సీఎం రేవంత్ రెడ్డికి అల్టిమేటం ఇచ్చారు. సోమవారం రోజున కరీంనగర్ లో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక అనంతరం. నూతనంగా ఎన్నికైన మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ కార్పొరేటర్లతో కలిసి మీడియాతో మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలన్నీ ఒక్కటి కావడానికి కారణమేంటి ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఫాంహౌజ్ వేదికగా కుట్రలు ఎందుకు చేశారు. ఎవరిపై మీ కోపం కాంగ్రెస్ గెలిచింది 14 సీట్లు, ఎంఐఎం గెలిచింది 3 సీట్లు, బీఆర్ఎస్ గెలిచింది 9 సీట్లు అన్నీ కలుపుకున్నా 26 సీట్లు మాత్రమే. మ్యాజిక్ ఫిగర్ దాటనే లేదు. ఇవన్నీ తెలిసి ఎందుకు బీజేపీని అడ్డుకునే ప్రయత్నం చేశారు. మీ చీకటి ఒప్పందాలే మిటీ,మేయర్, డిప్యూటీ మేయర్ లకు అభినంద నలు తెలియజేస్తున్న. కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయ జెండాను ఎగరేయాలని ఎన్నో ఏళ్లుగా కల కన్నం. ప్రజలంతా ఎదురు చూశారు. ఆ కల సాకారమైన ఈరోజు చాలా సంతోషంగా



ఉంది.నిన్న క్రికెట్ లో పాకిస్తాన్ పై భారత్ ఘన విజయం సాధించింది. కరీంనగర్ గడ్డపై జరిగిన ఈ మున్సిపల్ కబడ్డీ ఆటలో ఇతర పార్టీలన్న కుట్రలు చేసినా బీజేపీ మేయర్ కప్ గెలుచుకుంది. బీజేపీని ఓడించేందుకు చెప్పలేని, కంటికి కన్పించని కుట్రలెన్నో జరిగాయి. అధికారం చేతిలో ఉంది కదా అని బీజేపీ 30 సీట్లు సాధించినా, ఇండిపెండెంట్లు మావైపు ఉన్నా... మమ్మల్ని ఓడిం చేందుకు కుట్రలు జరిగాయి.రాష్ట్ర ముఖ్యమంత్రి మొదలుకుని మంత్రులు, కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలన్నీ కలిసి రెండ్రోజులుగా జరుగు తున్న కుట్రలను చూసి ప్రజలే విస్తుపోయారు. ఇన్ని కుట్రలు, కుతంత్రాలు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయాలను కుంటున్నారా అంటూ సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడ చూసినా ఇదే చర్చ జరిగింది. రాష్ట్రంలో అధికార మార్పిడి జరగా లన్నా, తెలంగాణ వచ్చినా కరీంనగర్ వేదికగా మార్పు మొదలైన సంగతి తెలిసిందే. అందులో భాగంగానే కరీంనగర్ మేయర్ పదవిని బీజేపీ కైవసం చేసుకుంటే రాష్ట్రంలోనూ బీజేపీ అధికారం లోకి రావడం తథ్యమనే భయంతో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలన్నీ ఒక్కటై కుట్ర చేశాయి. కానీ మేం ప్రజల సహకారం, అమ్మవారి ఆశీస్సు లతో ఆ కుట్రలన్నీ భగ్నం చేశాం.2005లో ఇదే రోజున నేను కార్పొరేటర్ గా తొలిసారి ఎన్నికైన పుడు ఎంతో సంతోషపడ్డా. మళ్లీ ఈరోజు ఇదే కార్పొరేషన్ పై మేయర్ పీఠాన్ని బీజేపీని దక్కించు కున్నందుకు అంతకంటే ఎక్కువ సంతోషంగా ఉంది. మేయర్ గా కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు ఎన్నిక కావడం చాలా ఆనందంగా ఉంది. మా మేయర్, డిప్యూటీ మేయర్ కార్పొరేటర్లు గుణవంతులు, నీతిమంతులు అవినీ తికి ఆస్కారం లేకుండా పనిచేస్తారు. కార్పొరేషన్ లో అవినీతికి తావు లేకుండా ప్రజలకు అండగా ఉంటూ కరీంనగర్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం. ఎన్నికల వరకే రాజకీయాలు. ఎన్నికల తరువాత అభివృద్ధే మా లక్ష్యం. ఇందుకోసం అన్ని పార్టీలు కలిసి రావాలని కోరుతున్నా. కరీంనగర్ అభివృద్ధి విషయంలో ప్రజలు లేటైనా లేటెస్టుగా తీర్పుని చ్చారు. అధిక మెజారిటీని ఇచ్చి ఆశీర్వదించారు. మేయర్, డిప్యూటీ మేయర్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ, అమిత్ షాను కలిసి కరీంనగర్ కు అత్యధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేసేందుకు యత్నిస్తా.నేన డుగుతున్నా. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలన్నీ ఒక్కటి కావడానికి కారణమేంటి? ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఫాంహౌజ్ వేదికగా కుట్రలు ఎందుకు చేశారు? ఎవరిపై మీ కోపం? కాంగ్రెస్ గెలిచింది 14 సీట్లు, ఎంఐఎం గెలిచింది 3 సీట్లు, బీఆర్ఎస్ గెలిచింది 9 సీట్లు... అన్నీ కలుపుకున్నా 26 సీట్లు మాత్రమే. మ్యాజిక్ ఫిగర్ దాటనే లేదు. ఇవన్నీ తెలిసి ఎందుకు బీజేపీని అడ్డుకునే ప్రయత్నం చేశారు. మీ చీకటి ఒప్పందాలే మిటీ,గత రెండ్రోజులుగా కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కుట్రలను చూసి మేం భయపడలే. కనీస వ్యూహం, ఎత్తుగడలకు లేకుండా వ్యవహరించిన తీరును చూసి మేమంతా నవ్వుకున్నాం. ఈ విషయంలో బీఆర్ఎస్ కార్పొరేటర్ల పంథాను చూసి అభినందించకుండా ఉండలేకపోతున్నా. ప్రజాస్వామ్య తీర్పును శిరసావహించాలనే ఉద్దేశంతో పార్టీ నిర్ణయానికి భిన్నంగా వ్యవహరిం చిన తీరు గొప్ప విషయం. కరీంనగర్ మేయర్ ఎన్నిక విషయోం పూర్తిగా సహకరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుకు ప్రత్యేక ధన్యవా దాలు. ఈ విషయంలో ఆయన చేయని సాయం లేదు. హ్యాట్సాఫ్. జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ ఫోన్ చేసి ఎప్పటికప్పుడు సహకరించారు. వారికి ధన్యవాదాలు. కరీంనగర్ గెలుపుకు ప్రధాన కారణం నరేంద్రమోదీ ఇచ్చిన నిధులు, చేసిన అభివృద్ధే కారణం. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహకారం మరువలేనిది. వీరితోపాటు కిషన్ రెడ్డి, డాక్టర్ లక్ష్మణ్, డీకే అరుణసహా బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్సీలు ఎంతో సహకారం అందించారు. ముఖ్యంగా ఇతర జిల్లాల నుండి బీజేపీ కార్యకర్తలు వచ్చి కరీంనగర్ లో బీజేపీ గెలుపు కోసం కష్టపడి పనిచేసిన తీరు అభినందనీయం అన్నారు.





## జమ్మికుంట మున్సిపల్ చైర్మన్‌గా

# మొలుగు ప్రశాంత్ (దిలీప్)

**వైస్ చైర్మన్ గా బి ఆర్ ఎస్ కౌన్సిలర్ ముంతాజ్ అలీ ఎడి మహమ్మద్**
**చివరి నిమిషంలో అన్యూహరీతిలో చైర్మన్ ఎంపిక**

**జమ్మికుంట, ఫిబ్రవరి 16 (నినాదం)**

జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మెన్ ఎన్నికకు తెరపడింది. చివరి నిమిషం లో అనూహ్య రీతిలో బి అర్ ఎస్ పార్టీ పన్నెండు మంది అభ్యర్థులు, ముగ్గురు ఇండిపెండెంట్ అభ్యర్థులతో కలిసి వచ్చిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అందరికి షాక్ ఇచ్చారు. ఇండిపెండెంట్ అభ్యర్థి మొలుగు ప్రశాంత్ కుమార్ చైర్మెన్ గా ,బి అర్ ఎస్ అభ్యర్థి ముంతాజ్ అలీ ఏడి మహమ్మద్ వైస్ చైర్మెన్ గా ఎన్నికయ్యారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలో ముప్పై వార్డులుండగా పన్నెండు బి అర్ ఎస్, పది కాంగ్రెస్, నలుగురు బిజెపి , ముగ్గురు ఇండిపెం డెంట్ లు, ఒక్కరు అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులు గెలుపొందారు. అయితే ఏ పార్టీకి మ్యాజిక్ ఫిగర్ రాకపోవడం తో మూడు రోజుల నుండి అనూహ్య పరిణామాల మధ్య కాంగ్రెస్ , బి ఆర్ ఎస్ వ్యూహాలతో క్యాంపులు నిర్వహించింది. సోమవారం చివరి నిమిషం లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తో కలిసి బి అర్ ఎస్ , ఇండిపెండెంట్ లు మున్సిపల్ కార్యాలయానికి వచ్చారు. పదిమంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సైతం హాజరయ్యారు. బిజెపి పార్టీకి చెందిన నలుగురు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుండి గెలుపొందిన కౌన్సిలర్ అభ్యర్థి చైర్మన్ ఎన్నికకు గైహాజరయ్యారు. బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులతో పాటు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఇండిపెండెంట్ లతో హుజురాబాద్ ఆర్డీఓ రమేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ తరుణంలో ఇండిపెండెంట్ అభ్యర్థి మొలుగు ప్రశాంత్ కుమార్ బి అర్ ఎస్ కండువా కప్పుకొని ప్రమాణ స్వీకారం చేయడం పై కాంగ్రెస్ అభ్యర్థులు అభ్యంతరం వ్యక్తం చేశారు.ముగ్గురు ఇండిపెం డెంట్ లు ఒక మహిళ బి అర్ ఎస్ అభ్యర్థి నీ తమ వైపు తీసుకెళ్ళే ప్రయత్నం చేయడం తో ఇరు పార్టీల కౌన్సిలర్ అభ్యర్థుల మధ్య తోపులాట జరిగింది.చివ రికి ఇండిపెండెంట్ అభ్యర్థి ప్రశాంత్ కుమార్ కు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల తరపున మద్దతు తెలుపడంతో కండువా లేకుండా ప్రమాణ స్వీకారం చేయడం తో చివరికి చైర్మెన్ గా మొలుగు ప్రశాంత్ కుమార్, బీఆర్ఎస్ పార్టీకి చెందిన వైస్ చైర్మెన్ గా ముంతాజ్ అలీ ఎడి మహమ్మద్ ఎన్నిక య్యారు. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ ఉత్కంఠ భరితంగా ఉండడంతో హుజురా బాద్ ఏసిపి మాధవి ఆధ్వర్యంలో భారీ బందోబ స్తును ఏర్పాటు చేశారు.

## మాజీ చైర్మన్ వైస్ చైర్మన్ ను ఓడించిన వారికి మళ్లీ చైర్మన్ పదవులు

**జమ్మికుంట, ఫిబ్రవరి 16 (నినాదం)**



జమ్మికుంట మున్సిపల్ లో 2020 లో చైర్మన్ గా గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థి తక్కల్లపల్లి రాజేశ్వరరావు ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపల్ పరిధిలోని 23 వ వార్డులో అతని భార్య రాధికను నిలబెట్టారు. అదే వార్డులో ఇండి పెండెంట్ అభ్యర్థిగా మోలుగు దిలీప్ నిలబడి తక్కలపల్లి రాధిక పై గెలుపొంది జమ్మికుంట మున్సిపల్ చైర్మన్గా ఎన్నికయ్యారు. అదేవిధంగా గతంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గా పనిచేసిన దేశిని స్వప్న కోటి 19వ వార్డు నుండి పోటీ చేసి వైస్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం 19 వ వార్డు నుండి బీఆర్ఎస్ పార్టీ నుండి మహమ్మద్ జావేద్ బరిలో నిలిచి విజయం సాధించి మున్సిపల్ వైస్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టారు. చైర్మన్ స్థానంలో గెలిచిన వ్యక్తి అదే చైర్మన్ పై పోటీ చేసి గెలవడం అలాగే వైస్ చైర్మన్ స్థానంలో అదే స్థానంలో నిలబడి గెలిచి వైస్ చైర్మన్ కావడం స్థానికంగా జోరుగా చర్చ జరుగుతుంది.

## హుజూరాబాద్ మున్సిపల్ పీఠంపై

# ఎగిరిన కాంగ్రెస్ జెండా

**దశాబ్దాల తర్వాత హుజురాబాద్ లో హస్త వికాసం... చైర్మెన్ గా సుహాసిని, వైస్ చైర్మన్ గా అంజలి**
**ప్రజా ప్రభుత్వానికి పట్టం కట్టిన హుజురాబాద్ ప్రజలు.. విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఇన్చార్జి ప్రణవ్**





**జమ్మికుంట, ఫిబ్రవరి 16 (నినాదం)**

హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా ఎగరవేసింది.కొన్ని దశాబ్దాల తర్వాత కాంగ్రెస్ పార్టీకి విజయ తిలకాన్నిదిద్దారు హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.ఎన్నికలు ప్రారం భమైన నాటి నుంచి అభ్యర్థుల ఎంపికలో ఆచుతూచి వ్యవహరిస్తూ,ఈసారి ఎలాగైనా హుజురాబాద్ లో జెండా ఎగురవేయాలని పట్టుదలతో ఉండి విజయయాత్రను కొనసా గించారు.సోమవారం నాడు హుజూరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు ప్రమాణస్వీకారం చేసిన అనంతరం చైర్మెన్ గా రోంటాల సుహాసిని,వైస్ చైర్మన్ గా గూడూరి అంజలి ఎన్నికున్నారు.అనంతరం జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్,ప్రణవ్ ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.గెలిచిన సభ్యులను ఘనంగా సన్మానించారు ఎమ్మెల్యే నవీన్ యాదవ్,ప్రణవ్.అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలకు దగ్గరై ఇటీవల జరిగిన అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసిందని,ఇకపై హుజురాబాద్ లో ఏ ఎన్నిక జరిగినా ఎగిరేది కాంగ్రెస్ జెండానే అని వారు అన్నారు.గెలిచిన కౌన్సిలర్లు ప్రజల సేవలో ఉంటారని ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు మరింత చేరువ చేస్తామని,సంక్షేమం,అభి వృద్ధి మా ప్రధాన ధ్యేయమని అప్పుడు ఎన్నికల్లో చెప్పినట్టు నిధులు తీసుకొచ్చి మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ,బీఆ ర్ఎస్ ఒక్కటైనా కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఆపలేకపోయారని,ఇప్పుడు జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో సొంతంగానే జెండా ఎగరవేసినట్టు,వచ్చే ఎంపిటిసి,జడ్పీటీసీ ఎన్నికల్లో ఇదే విజయం పునరావృతం అవుతుందని అన్నారు.ఈ సందర్భంగా ఇంతటి మెజారిటీ అందించిన హుజూరా బాద్ ప్రజలకు అటు జమ్మికుంట ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు నవీన్ యాదవ్,ప్ర ణవ్.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ కాంగ్రెస్ శ్రేణులు భారీగా హాజరయ్యారు.



## బీసీ సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ

**మెట్ పల్లి ఫిబ్రవరి 16 ( నినాదం)**

అమరావతి వేదికగా ఈ నెల 22న "బీసీ సింహ గర్జన" మహాసభను నిర్వహించనున్నట్లు భారత చైతన్య యువజన పార్టీ (బీసీ వైపీ) నేతలు వెల్లడించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా ఉన్న పూలే–అంబేద్కర్–మండల్–కర్పూరి ప్రాంగణంలో సభ జరగనుందని తెలిపారు.సభకు సంబంధించిన పోస్టర్లను, సోమవారం మెట్ పల్లి పట్టణంలో పార్టీ జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు, న్యాయవాది గుయ్య సాయికృష్ణ యాదవ్ మాట్లాడుతూ, స్వతంత్రం వచ్చిన 79 సంవత్సరాలు గడిచినా బీసీలు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. రాజధాని ప్రాంతంలో బీసీ కులాలకు వెయ్యి ఎకరాల భూమి కేటాయించాలని తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను కోరారు. బీసీ కార్పొరేషన్లకు తగిన నిధులు కేటాయించి అభివృద్ధికి వినియోగించాలని, విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలు, చట్టసభల్లో 44 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ నెల 22న జరిగే "బీసీ సింహ గర్జన" సభను లక్షలాది మంది బీసీలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో మార్గం సురేష్, వేముల రాకేష్, శంకరన్న, రెబ్బాస్ హరిష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారం చేసిన కౌన్సిలర్లు



**జమ్మికుంట, ఫిబ్రవరి 16 (నినాదం)**

జమ్మికుంట పట్టణంలోని మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికల్లో భాగంగా టిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీ చెందిన నాయకులు హాజరై ప్రమాణ స్వీకారం చేశారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని చైర్మన్ అభ్యర్థి ఎన్నికల ప్రక్రియలో భాగంగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి 12 మంది టిఆర్ఎస్ కౌన్సిలర్లతోపాటు ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులను తీసుకొని చివరి నిమిషంలో మున్సిపల్ కార్యాల యానికి చేరుకున్నారు. ఇదే తరుణంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పదిమంది కౌన్సిలర్లు సైతం హాజరు కావడంతో ఆర్డీఓ రమేష్ ఆధ్వర్యంలో కౌన్సిలర్లచేత ప్రమాణస్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలో ఇండిపెం డెంట్ కౌన్సిలర్ గా గెలుపొందిన వారు టిఆర్ఎస్ పార్టీ కండువా వేసుకొని ప్రమాణ స్వీకారం చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు చందారాజు, ఒగ్గు రమేష్, మాచర్ల రాజు ఆర్డీవోను నిలదీశారు. చాలాసేపు వాగ్వివాదం జరుగగా పార్టీ కండువా లేకుండానే చైర్మన్ అభ్యర్థి ఎంపిక జరగాలని కాంగ్రెస్ నాయకులు పట్టు పట్టడంతో ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఉన్న ములుగు ప్రశాంత్ కుమార్ ఎలాంటి పార్టీ కండువా కప్పుకోకుండా టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు చెందిన మద్దతుతో చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేశారు.

## ఇండిపెండెంట్ చైర్మన్‌కు కాంగ్రెస్ పార్టీ మద్దతు

**30 వ వార్డు కాంగ్రెస్ పార్టీ చందా రాజు**

**జమ్మికుంట, ఫిబ్రవరి 16 (నినాదం)**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 23వ వార్డుకు చెందిన ఇండి పెండెంట్ కౌన్సిలర్ అభ్యర్థి మున్సిపల్ చైర్మన్ గా మొలుగు ప్రశాంత్ కుమార్ కు కాంగ్రెస్ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగిందని కౌన్సిలర్ చందా రాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండిపెండెంట్గా గెలిచిన ప్రశాంత్ మూడు రోజులపాటు కాంగ్రెస్ క్యాంపులో ఉన్నారని రానున్న రోజుల్లో చైర్మన్ అభ్యర్థిగా గెలుపొందిన ప్రశాంత్ కుమార్ కాంగ్రెస్ పార్టీ లోనే ఉంటూ మున్సిపల్ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.



ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఉన్న ప్రశాంత్ కు బిఆ ర్ఎ స్ కాంగ్రెస్ పార్టీలు రెండు కూడా మద్దతు తెలపడం జరిగిందని టిఆర్ఎస్ పార్టీకి చెందిన వారు తమ పార్టీ నుండే చైర్మన్ అభ్యర్థిగా గెలుపొందినట్లు ప్రక టించుకోవడం సరైనది కాదు అని పేర్కొన్నారు. కౌన్సిలర్ గా ప్రమాణం చేస్తున్న సమయంలో టిఆర్ఎస్ కండువా కప్పుకున్న పుడు రిటర్నింగ్ అధికారికి కాంగ్రెస్ పార్టీ నాయకుల మందిరం కలిసి అభ్యంతరం తెలపడంతో చైర్మన్ అభ్యర్థిగా తాను పార్టీ కండువా కప్పుకోకుండానే ప్రమాణస్వీకారం చేయాలని తెలప డంతో దానికి అంగీకరించిన ఆర్డీవో రమేష్ అదేవిధంగా ప్రమాణ స్వీకారం చేయించారని పేర్కొన్నారు. భవిష్యత్తులో చైర్మన్గా ఉన్న ప్రశాంత్ కుమార్ కాంగ్రెస్ వెంట నడుస్తారని నమ్మకంతోనే తాము మద్దతు తెలపడం జరిగిందని పేర్కొన్నారు.

## విప్ ఆలస్యంపై ఆగ్రహం

**బీజేపీ జిల్లా అధ్యక్షుడి ఇంటిపై కార్యకర్తల దాడి యత్నం**

**మెట్‌పల్లి, ఫిబ్రవరి 16 (నినాదం):**

జగిత్యాల జిల్లా, మెట్ పల్లిలో మున్సిపల్ చైర్మన్ ఎన్నికల అనంతరం ఉద్రిక్త పరిస్థితులు నెలకొ న్నాయి. విప్ జారీ ఆలస్యమైందనే ఆరోపణలతో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి నివాసంపై అదే పార్టీకి చెందిన కొందరు కార్య కర్తలు దాడి యత్నానికి దిగారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ఎన్నిక జరిగిన అనంతరం బీజేపీ తరపున చైర్మన్ పదవి దక్కే అవకాశాన్ని కోల్పోయామని భావించిన కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేశారు. విప్ పత్రం సకాలంలో అందలేదని ఆరోపిస్తూ బొడ్ల రమేష్, బొడ్ల గౌతం, సుకేటి విజయ్, రానదీర్ తదితరులు మధ్యాహ్నం సుమారు 3:45 గంటల సమయంలో యాదగిరి ఇంటి వద్దకు చేరుకున్నారు.ఈ సందర్భంగా ఇంటి వద్ద ఉన్న కుర్చీలను ధ్వంసం చేసినట్లు సమాచారం.




విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసు కొచ్చారు. యాదగిరి కుమారుడు రాచకొండ రంజిత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేసినట్లు మెట్పల్లి సబ్ఇన్స్పెక్టర్ పి. కిరణ్ కుమార్ తెలిపారు. ఎన్నికలు పూర్తయిన నేపథ్యంలో ఇలాంటి ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు వ్యతిరేకంగా పోరాడే ఏకైక పార్టీ బిజెపి

**అభివృద్ధి,ప్రజల పట్ల ఆ రెండు పార్టీల వైఖరి దారుణం: బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**జమ్మికుంట, ఫిబ్రవరి 16 (నినాదం)**

కాంగ్రెస్ , బి ఆర్ ఎస్ లకు వ్యతిరేకంగా పోరాడే ఏకైక పార్టీ బిజెపి అని, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించే ఆ పార్టీలకు ఏ విష యంలోనూ మద్దతు ఇచ్చే ప్రసక్తి లేదని , అందుకే జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియకు దూరంగా ఉన్నామని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం రోజున జమ్మికుంట పట్టణ మున్సి పాలిటీకి జరిగిన చైర్మన్ ఎన్నిక ప్రక్రియ ఉత్కంఠ భరితంగా సాగింది. బి ఆర్ ఎస్ 12, కాంగ్రెస్10 , బిజెపి4, స్వతంత్రులు 4 స్థానాలలో గెలుపొందారు. ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీకి రాకపోవడంతో ఇక్కడ బీజేపీ, స్వతంత్ర అభ్యర్థులు కీలకంగా మారారు. ఈ నేపథ్యంలో బిజెపి చైర్మన్ ఎన్నికల ప్రక్రియలో పాల్గొన కూడదనే నిర్ణయం తీసుకుంది. బిజెపి ఓటింగ్ కు దూరంగా ఉంది.



ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పై వ్యాఖ్యలు చేసి మాట్లాడారు. బి ఆర్ ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు అధికారం కోసం తప్ప ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం చేసిందేమీ లేదన్నారు. గత బిఆర్ఎస్ , నేటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు పెద్ద తేడా ఏమీ లేదన్నారు. ఆ రెండు ప్రభుత్వాలు ప్రజల పట్ల వ్యవహరిం చిన తీరు దారుణం అన్నారు. ప్రజలను గోస పెట్టే ఆ పార్టీలకు మద్దతు ఇవ్వకుండా ఉండాలని పార్టీ నిర్ణయం తీసుకొని చైర్మన్ ఎన్నిక కు పోటీకి దూరంగా ఉండటం జరిగిం దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుప్పాల రఘు, బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ,కను మల గణపతి, ఆకుల రాజేందర్, మాడ వెంక రెడ్డి, బిజెపి కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్ ,కొలకాని రాజకుమారి, గుర్రం కావ్య పరశురాములు, తూర్పాటి చందన శంకర్, తదితరులు పాల్గొన్నారు

# క్రీడాభిమానం చాటుకున్న కాంగ్రెస్ నాయకులు మేరుగు నరేష్

**క్రికెట్ మ్యాచ్ కోసం పెద్ద తెర ఏర్పాటు**

**వెల్గటూర్,ఫిబ్రవరి15(నినాదం న్యూస్):**

సగటు భారత క్రికెట్ అభిమాని కోరుకునే అత్యంత ఉద్వేగభరిత, ఉత్సాహ భరిత, నరాలు తెగే మజాను అందించే క్రికెట్ మ్యాచ్ ఏదైనా ఉందీ అంటే అది ఇండియా పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ అనడంలో అతిశయోక్తి లేదు.చిరకాల ప్రత్యర్థితో క్రికెట్ మ్యాచ్.. అందులోని ప్రపంచ కప్ లో తలపడుతున్నాయి అంటే ప్రతీ భారత క్రికెట్ అభిమాని రోమాలు నిక్కపొడిచి భారత్ విజయం కోసం ఆకాంక్షిస్తూ మనసు ఉప్పొంగుతుంది.మహా శివరాత్రి రోజున అందులోనూ



సాయంకాలం ఏడు గంటలకు మ్యాచ్ ఉండడంతో.. శివరాత్రి జాగారం ఉండే భక్తులు,క్రీడాభిమానులు,యువత కోసం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేరుగు నరేష్ గౌడ్ వినూత్న ఆలోచన చేశాడు.స్థానిక వెల్గటూర్ మండల కేంద్రంలోని క్రికెట్ గ్రౌండ్(వడ్ల సెంటర్)లో తన స్వంత ఖర్చులతో పెద్ద ఎల్ఈడీ తెర ఏర్పాటు చేసి జాగారం ఉండే భక్తులు,యువత, క్రీడాభిమానులు ఇండియా పాకిస్తాన్ ట్వంటీ ట్వంటీ క్రికెట్ ఆస్వాదించేలా ఎల్ఈడీ తెర,సౌండ్ సిస్టమ్,చైర్ లు ఏర్పాటు చేసి తన క్రీడాభిమానాన్ని చాటుకున్నారు.సాయంకాలం సమయం అలాగే శివరాత్రి జాగారం ఉండే భక్తులు,యువత అధిక సంఖ్యలో హాజరవడంతో గ్రౌండ్ అభిమానులతో కిటకిటలాడింది.క్రికెట్ అభిమానుల కోసం శివరాత్రి రోజున మెరుగు నరేష్ ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.



# ఆత్మీయులుగా ఉన్నరు నా వెంట..
# సమస్యేదైనా జవాబుదారుగా ఉంటా

## కార్పొరేటర్ బెంద్రం సునీత రాజిరెడ్డి... 23 వ డివిజన్‌లో బెంద్రం విజయోత్సవ ర్యాలీ

### మంగళహారతులతో మోగిన వీధులు... కృతజ్ఞతా ర్యాలీలో పెద్ద ఎత్తున ప్రజలు





**రామగుండం, ఫిబ్రవరి 16 (నినాదం):** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 23 వ డివిజన్‌లో నూతన కార్పొరేటర్‌గా ఎన్నికైన బెంద్రం సునీత రాజిరెడ్డి విజయోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఎన్నికల్లో గెలుపొందిన అనంతరం ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ నిర్వహించిన ఈ ర్యాలీ ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది, సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సునీత రాజిరెడ్డి కార్పొరేటర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాసేవే లక్ష్యమని, 23 వ డివిజన్ అభివృద్ధే తన ప్రధాన ధ్యేయమని ఆమె స్పష్టం చేశారు.

**మహిళల మంగళహారతులతో అపూర్వ స్వాగతం**

విజయోత్సవ ర్యాలీ సందర్భంగా 23 వ డివిజన్‌లోని ప్రతి వీధిలో మహిళలు మంగళహారతులు పట్టి సునీత రాజిరెడ్డికి ఘన స్వాగతం పలికారు. పూలమాలలతో, శాలువాలతో సన్మానాలు చేస్తూ అభినందనలు తెలిపారు. యువత, పెద్దలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.అభివృద్ధి పథంలో 23వ డివిజన్"ప్రజలు నాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటాను. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తాను" అని సునీత రాజిరెడ్డి పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.విజయోత్సవ ర్యాలీతో 23వ డివిజన్‌లో పండుగ వాతావరణం నెలకొంది. ప్రజల ఆశలు, అభిలాషలను నెరవేర్చే దిశగా కొత్త కార్పొరేటర్ ముందడుగు వేయడంతో స్థానికుల్లో ఆశాభావం వ్యక్తమవుతోంది.




# రాజకీయ ఉత్కంఠకు చెక్



## ధర్మపురి పురపాలికకు నాగలక్ష్మి నాయకత్వం–వైస్ చైర్మన్‌గా ఇందారపు రామన్న ఎన్నిక

### అభివృద్ధే లక్ష్యంగా కొత్త పాలకవర్గం ప్రమాణ స్వీకారం





**ధర్మపురి ఫిబ్రవరి 16 ( నినాదం)** ధర్మపురి మున్సిపాలిటీలో గత కొద్ది రోజులుగా కొనసాగిన రాజకీయ ఉత్కంఠకు సోమవారం తెరపడింది. పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎన్నిక జరిగిందని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. చైర్మన్‌గా వేముల నాగలక్ష్మి , వైస్ చైర్మన్‌గా ఇందారపు రామన్న ఎన్నికయ్యారు. నూతన పాలకవర్గం కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం నిర్వహించడంతో పట్టణంలో కొత్త పాలనకు నాంది పలికింది.

**పార్టీ నిర్ణయానుసారమే ఎంపిక**

ఎన్నికల ప్రక్రియకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపిక పార్టీ అధిష్టానం సూచనల మేరకే జరిగినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో ఎప్పుడూ భాగస్వాములమై ఉండటంతోనే ప్రజలు పార్టీకి విశ్వాసం చూపుతున్నారని ఆయన అన్నారు. ప్రజల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

**అధిష్టానం సంప్రదింపులతో నిర్ణయం**

మున్సిపల్ చైర్మన్ పదవికి పలువురు అభ్యర్థులు ఆసక్తి చూపిన నేపథ్యంలో పార్టీ ఉన్నత నాయకత్వం సమగ్రంగా చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. ఈ ఎంపిక కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మరియు రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో సంప్రదింపుల అనంతరం చైర్మన్ ఎంపిక జరిగినట్లు వెల్లడించారు.
మొదటి రెండు సంవత్సరాలు వేముల నాగలక్ష్మి చైర్మన్‌గా కొనసాగుతారని, అనంతరం మరో అభ్యర్థి సంగనభట్ల దినేష్ సంతోషికి అవకాశం కల్పించనున్నట్లు మంత్రి తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన నాయకులను గుర్తించి తగిన గౌరవం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

**ముందుగా హామీల అమలు – తరువాతే వేడుకలు**

ఎన్నికల్లో విజయం సాధించిన వెంటనే విజయోత్సవాలు నిర్వహించకుండా, ముందుగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంపైనే దృష్టి పెట్టాలని మంత్రి సూచించారు. 60 రోజుల్లో అభివృద్ధి కార్యక్రమాల అమలుకు ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని తెలిపారు. వార్డు కౌన్సిలర్లు తమ వార్డుల్లో ప్రజలను కలిసి కృతజ్ఞతలు తెలపాలని సూచించారు.

**అభివృద్ధిపై ప్రత్యేక కార్యాచరణ**

రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. పట్టణంలో మౌలిక సదుపాయాల మెరుగుదల, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం వంటి అంశాలపై త్వరలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నట్లు మంత్రి వెల్లడించారు. కొత్త పాలకవర్గం సమిష్టిగా పనిచేస్తే పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు.
ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా ముగియడంతో పట్టణంలో ఆనంద వాతావరణం నెలకొంది. ప్రజలు కొత్త పాలకవర్గం నుంచి అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.
ఈ చైర్మన్ ఎన్నిక కార్యక్రమాన్ని జగిత్యాల ఆర్డీవో వెంకటేశ్వర్లు
ధర్మపురి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ నిర్వహించగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా
ధర్మపురి సీఐ రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ మహేష్, ఉదయ్ కుమార్ దాదాపు 25 మంది పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.





# ఆదరించారు.. అండగా నిలిచారు

## ప్రజాసమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా

### 16వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ అయేషా సిద్ధిఖ

### అట్టహాసంగా ప్రమాణస్వీకారం

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 16 (నినాదం):** ప్రజలు తనను ఆదరించి అండగా నిలిచారని, వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని వనపర్తి మున్సిపాలిటీ 16వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ అయేషా సిద్ధిఖ తెలిపారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున పోటీ చేసిన ఆమెకు 556 ఓట్లు లభించగా, ఇండిపెండెంట్ అభ్యర్థి పద్మా దేవరకు 482 ఓట్లు వచ్చాయి. దీంతో 74 ఓట్ల మెజారిటీతో అయేషా సిద్ధిఖ విజయం సాధించారు. సోమవారం పురపాలక సంఘంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆమె 16వ వార్డు కౌన్సిలర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తనపై నమ్మకం ఉంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా అవకాశం కల్పించారని కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా వార్డులో పలు సమస్యలు ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని, వాటి పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల మధ్య నిరంతరం ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా పాతకోట కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉన్నాయని, వాటిని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను ఎప్పుడైనా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అయేషా సిద్ధిఖ విజయంలో బీఆర్ఎస్ నాయకులు అస్లాంబీన్ ఇస్మాయిల్, ఫెరోజ్, జునేత్, నజీబ్ కీలక పాత్ర పోషించారు. వనపర్తి జిల్లా పరిధిలోని కొత్తకోట, పెబ్బేరు, ఆత్మకూరు, అమరచింత మున్సిపాలిటీల్లో ముస్లిం మైనార్టీ మహిళా అభ్యర్థులు విజయం సాధించని పరిస్థితిలో, వనపర్తి మున్సిపాలిటీలో అయేషా సిద్ధిఖ గెలుపు విశేషంగా నిలిచింది.

# నగర పాలికలో
# నయా టీం ప్రమాణం

## మేయర్‌గా మహంకాళి స్వామి...
## డిప్యూటీగా పాతపెల్లి ఎల్లయ్య

### రామగుండంలో కొలువుదీరిన కొత్త సారధులు







డిప్యూటీ మేయర్ గా ప్రమాణం చేస్తున్న పాతపెల్లి ఎల్లయ్య



42వ డివిజను కార్పోరేటర్ పాతపెల్లి కావ్య



52వ డివిజను కార్పోరేటర్ నాగరాజు



34వ డివిజను కార్పోరేటర్ స్వప్నప్రియ

**రామగుండం ఫిబ్రవరి 16 (నినాదం):** రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక కౌన్సిల్ సమావేశంలో నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు ప్రమాణ స్వీకారం చేశారు. మొత్తం 60 మంది సభ్యుల్లో 49 మంది హాజరై జిల్లా పరిషత్ సీఈఓ నరేందర్ చేత ప్రమాణం చేశారు. తెలుగు అక్షరమాల క్రమంలో ప్రమాణ స్వీకారం జరిగింది. అనంతరం మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికలు నిర్వహించగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 46 వ డివిజన్ కార్పొరేటర్ మహంకాళి స్వామి మేయర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డిప్యూటీ మేయర్‌గా 57వ డివిజన్ కార్పొరేటర్ పాతపెల్లి ఎల్లయ్య ఎన్నికైనట్లు ప్రిసైడింగ్ అధికారి ప్రకటించారు. ఈ కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే మరియు ఎక్స్ అఫిషియో సభ్యుడు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), మున్సిపల్ కమిషనర్ జె. అరుణశ్రీ, ఎన్నికల పరిశీలకులు పద్మజా రాణి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నూతన పాలకవర్గం పనిచేయాలని సూచించారు. నగరాన్ని వైద్య, విద్య, పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ నగరంలోని మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య కూడా నగర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు.

### ప్రమోషన్స్ పూర్తి చేసుకున్నాక
# టైటిల్ వివాదాలు

సినిమా ప్రమోషన్లన్నీ పూర్తి చేసుకున్నాక, సరిగ్గా సెన్సార్ సర్టిఫికేట్ వచ్చే సమయంలో టైటిల్ మార్చాల్సి రావడం నిర్మాతలకు పెద్ద తలనొప్పిగా మారింది. తాజాగా యంగ్ హీరో సుహాస్ నటించిన సినిమా కూడా ఇదే సమస్యను ఎదుర్కొంది. కేవలం సుహాస్ మాత్రమే కాదు, ఈ మధ్య కాలంలో మరికొన్ని చిన్న సినిమాలు కూడా సెన్సార్ అబెక్షన్స్ వల్ల పేర్లు మార్చుకున్నాయి. సుహాస్, శివానీ నగరం జంటగా నటించిన చిత్రం 'హే భగవాన్'. ఈ నెల 20న విడుదలకు సిద్ధమైన ఈ సినిమాపై సెన్సార్




బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసింది. దేవుడి పేరుతో ఉన్న టైటిల్ వల్ల కొన్ని వర్గాల సెంటిమెంట్స్ దెబ్బతినే అవకాశం ఉందని భావించిన బోర్డు, పేరు మార్చాలని సూచించింది. దీంతో మేకర్స్ చేసేదేమీ లేక చివరి నిమిషంలో టైటిల్‌ను 'హే బలవంత్!' గా మార్చారు. ప్రమోషన్లన్నీ పాత పేరుతోనే జరగడంతో ఈ మార్పు సినిమాపై ఎలాంటి ప్రభావం చూపుతుందోనని చిత్ర యూనిట్ ఆందోళన చెందుతోంది. ఇటీవల విడుదలైన 'వానర' చిత్రానికి కూడా ఇదే పరిస్థితి ఎదురైంది. ఈ చిత్రంలో కుల రాజకీయాలు మరియు సున్నితమైన అంశాలు ఉండటం, టైటిల్ ఏమో హనుమంతుడిని గుర్తు చేసేలా ఉండటంతో సెన్సార్ బోర్డు నో చెప్పింది. దీంతో ఈ సినిమాను 'వనవీర' పేరుతో విడుదల చేయాల్సి వచ్చింది. ప్రమోషన్ల కోసం ఖర్చు పెట్టిన డబ్బు, టైటిల్ రీచ్ అంతా వృథా అయిందని ఆ చిత్ర దర్శకుడు ఆవేదన వ్యక్తం చేశారు.

### మార్చిలో రానున్న
# ఉస్తాద్ భగత్ సింగ్

NINADAM CINEMA

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న భారీ మాస్ ఎంటర్‌టైనర్ ఉస్తాద్ భగత్ సింగ్ విడుదలకు సన్నద్ధమవుతోంది. ఇప్పటికే ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాలో రాశి ఖన్నా, శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తుండగా, మాస్ కమర్షియల్ చిత్రాలకు కేరాఫ్ గా ఉన్న ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. సంగీత బాధ్యతలను రాక స్టార్ దేవి శ్రీ ప్రసాద్ చేపట్టారు. మార్చి 26న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. సినిమా విడుదల తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రమోషన్ కార్యక్రమాలను చిత్రబృందం మరింత వేగవంతం చేసింది. ఇటీవల విడుదలైన 'దేఖ్ లేంగే సాలా' లిరికల్ వీడియో అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. సోషల్ మీడియాలో ఈ పాటకు భారీ స్పందన లభించగా, అనేక మంది అభిమానులు వాట్సాప్ స్టేటస్‌లుగా కూడా పెట్టుకున్నారు. పవన్ కళ్యాణ్ మాస్ స్క్రీన్ ప్రెజెన్స్‌కు దేవిశ్రీప్రసాద్ అందించిన ఎనర్జిటిక బీట్‌లు జత కావడంతో ఈ సాంగ్ ట్రెండింగ్‌లో నిలిచింది. మొదటి పాట సూపర్ హిట్ కావడంతో సినిమా మీద హైప్ మరింత పెరిగింది. ఇప్పటికే మొదటి సాంగ్ సక్సెస్ కావడంతో రెండో పాట కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో చిత్రబృందం 'ఆరా ఆఫ్ ఉస్తాద్' అనే రెండో సాంగ్‌ను ఈ నెల 22న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది.





## 26న ఉదయ్‌పూర్‌లో రష్మిక, విజయ్ పెళ్లి?

టాలీవుడ్‌లో హిట్ ఫెయిర్ హీరో విజయ్ దేవరకొండ- హీరోయిన్ రష్మిక మందన్న పెళ్లి వార్తలు ఇప్పు డు మరింత జోరందుకున్నాయి. వీరు వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నారనే ప్రచారం సోషల్ మీడియా, సినీ వర్గాల్లో వైరల్ అవుతోంది. ఫిబ్రవరి చివరి వారంలో వీరి పెళ్లి జరగనుందనే టాక్ ఇండస్ట్రీలో సెన్సేషన్ సృష్టిస్తోంది. రాజస్థాన్‌లోని అందమైన నగరం ఉదయ్‌పూర్ లోని ఓ రాయల్ ప్యాలెస్‌లో అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల మధ్య సింపుల్‌గా పెళ్లి వేడుక జరపాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 26 తేదీని ముహూర్తంగా ఖరారు చేసినట్లు ఇండస్ట్రీలో చర్చ నడుస్తోంది. ఈ వేడుకను గోప్యంగా ఉంచేందుకు ఎంత ప్రయత్నించినా సోషల్ మీడియాలో సమాచారం లీక అవుతూనే ఉండటం గమనార్హం. పెళ్లి వేడుక ఉదయ్ పూర్‌లో సాదాసీదాగా జరిగినా, అసలు హంగామా మాత్రం హైదరాబాద్ లోనే ఉండబోతుందని టాక్. మార్చి 4న నగరంలోని ప్రముఖ వేదికలో సినీ, రాజకీయ ప్రముఖుల కోసం భారీ రిసెప్షన్ నిర్వహించనున్నట్లు సమాచారం. టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌కు చెందిన పలువురు స్టార్ సెలబ్రిటీలు ఈ వేడుకకు హాజరవుతారని అంచనాలు వ్యక్తమవుతున్నాయి.ఇటీవల విజయ్ దేవరకొండ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఆహ్వాన పత్రిక అందించారనే ప్రచారం ఈ పెళ్లి వార్తలకు మరింత బలం చేకూర్చింది. తాజాగా విజయ్ దేవరకొండ వెడ్డింగ్ కార్డ్ నెట్టింట వైరల్ అవుతుంది. ఇది చాలా సింపుల్‌గా కనిపిస్తుంది. ఈ ఇన్విటేషన్ ప్రకారం వారి వివాహం ఫిబ్రవరి 26న వివాహవం జరగనుందని అర్ధమవుతుంది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787